## తెలంగాణ యువతకు ఉద్యోగ-సిద్ధత దిశగా వైఐఎస్ యు కీలక అడుగు



హైదరాబాద్, మహానది న్యూస్, ఫిబ్రవరి 02: తెలంగాణలో యువతను ఉద్యోగాలకు సిద్ధం చేసే సమర్థవంతమైన విద్యా వ్యవస్థగా ప్రారంభమైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వై ఐ ఎస్ యు), సాధారణ చదువులకే పరిమితం కాకుండా ఉద్యోగ--కేంద్రీకృతమైన, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన స్కిల్ కోర్సుల వైపు యువతను దిశానిర్దేశం చేస్తోంది. ఈ విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలు పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకునేలా శిక్షణ అందిస్తున్నారు. హైదరాబాదులో ఉన్న వై ఐ ఎస్ యు కోర్సులు ఆరోగ్య సేవలు, లాజిస్టిక్స్, ఫార్మా, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ వంటి కీలక రంగాల్లో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. ఎండోస్కోపీ టెక్నీషియన్, మెడికల్ కోడింగ్, ఫార్మా అసోసియేట్, వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, సప్లై చైన్ సర్టిఫికేషన్ వంటి కోర్సుల ద్వారా విద్యార్థులకు ల్యాబ్ వర్క్, ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్‌పై దృష్టి సారిస్తున్నారు.వైఐఎస్ యులో శిక్షణ పొందిన విద్యార్థులకు పరిశ్రమ భాగస్వామ్యాల ద్వారా ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగ మద్దతు సేవలు అందుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఇన్స్టామార్ట్ తో కలిసి చేపట్టిన కార్యక్రమం ద్వారా క్విక్--కామర్స్ రంగంలో వేల మందికి కెరీర్ అవకాశాలు ఏర్పడనున్నాయని వెల్లడించారు. భవిష్యత్తులో డిప్లొమా, డిగ్రీ కోర్సులు ప్రారంభించడంతో పాటు శాశ్వత క్యాంపస్ నిర్మాణం దిశగా కూడా చర్యలు చేపడుతున్నామని వై ఐ ఎస్ యు అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ వి. శాంతి తెలిపారు. స్కిల్ ఆధారిత విద్యా మోడల్ తెలంగాణ యువతను ఉద్యోగాలకు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అన్నారు.

## ఈ నెలాఖరులో టీడబ్ల్యూజేఎఫ్

# హైదరాబాద్ జిల్లా మహాసభ



హైదరాబాద్ జర్నలిస్టులకు ఫెడరేషన్ సభ్యత్వం ఇస్తున్న మామిడి సోమయ్య

-25 వరకు సభ్యత్వ నమోదు

**హైదరాబాద్, మహానది న్యూస్, ఫిబ్రవరి 02:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లా మహాసభ ఈనెల చివరి వారంలో నిర్వహించాలని ఫెడరేషన్ జిల్లా అడ్ హక్ కమిటీ నిర్ణయించింది. సోమవారం సికింద్రాబాద్ పద్మారావునగర్ లోని ఎస్ ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాలులో అడ్ హక్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ కన్వీనర్ వి.రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, జిల్లా కో-కన్వీనర్లు పాల్గొని హైదరాబాద్ జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల, సంఘ నిర్మాణాంశాలపై చర్చించారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ను ఫెడరేషన్ లో సభ్యులుగా చేర్చుకునేందుకు ఈ నెల 25వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సమావేశం నిర్ణయించింది. అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కమిటీల ఎన్నిక జరపాలని,ఈ నెల చివరి వారంలో జిల్లా మహాసభ జరపాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, అనేక మీడియా సంస్థలకు కేంద్ర బిందువైన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో దాదాపు నాలుగైదు వేల మంది జర్నలిస్టులున్నారని, వీరిలో రిపోర్టర్లతో పాటు సబ్ ఎడిటర్లుగా పిలవబడే డెస్క్ జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులున్నారని అన్నారు. జర్నలిస్టుల్లో ఐక్యత లేకపోవడం వల్ల అనేక ఏళ్ళుగా కనీస హక్కులను సాధించుకోలేక అన్యాయానికి గురవుతున్నారని అన్నారు.

దాదాపు మూడు దశాబ్దాలుగా ఇండ్ల స్థలాలు పొందలేక దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలనకు కేంద్రం,పాలకులకు నిలయంగా ఉన్న హైదరాబాద్ నగరంలో పాత్రికేయులకు నివేశ స్థలాలు లేకపోవడం శోచనీయమని, గత పాలకులు జర్నలిస్టులకు అన్యాయం చేశారని,

ఈ ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని అన్నారు. ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జర్నలిస్టులను ఐక్య పరిచి సమస్యలపై త్వరలో కార్యాచరణ చేపట్టాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జిల్లా, రాష్ట్ర మహాసభల తర్వాత జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్రవ్యాప్త యాత్ర ఉంటుందని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్,జిల్లా కో-కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, పి.సంతోష్ కుమార్, సీహెచ్ బ్రహ్మం, ఎం.రవికుమార్, నాయకులు పద్మారావు, సంపత్ కుమార్, ఆర్. రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు హైదరాబాద్ జర్నలిస్టులకు సభ్యత్వం అందజేశారు.



సమావేశంలో పాల్గొన్న టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య, జిల్లా కన్వీనర్, కో-కన్వీనర్లు

# తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి

## - కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్





**హైదరాబాద్,మహానదిన్యూస్, ఫిబ్రవరి 2:** తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 2026-27 సంవత్సరానికి గరిష్ట స్థాయిలో రూ. 5,454 కోట్ల నిధుల కేటాయించామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోమవారం రోజు సికింద్రాబాద్ రైల్వే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా వర్చువల్ సమావేశంలో 2026 బడ్జెట్ వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రైలు నెట్‌వర్క్ అభివృద్ధి కోసం రూ. 47,984 కోట్లతో వివిధ రైల్వే ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని, రైల్వేలకు కేటాయింపులతో కూడిన కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటి 2026న పార్లమెంట్‌లో సమర్పించారు. న్యూఢిల్లీ నుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల ముఖ్యాంశాలపై సోమవారంరోజు వర్చువల్ గా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ 2026-2027 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ.5,454 కోట్ల బడ్జెట్ కేటాయింపులు మంజూరు అయ్యాయని తెలియజేశారు. 2009-14 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వార్షిక సగటు బడ్జెట్ వ్యయం రూ. 886 కోట్లు మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు 2009-14 మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రానికి జరిగిన సగటు కేటాయింపులతో పోలిస్తే దాదాపు ఆరు రెట్లు పెరిగిందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో రూ. 47,984 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయని,, తెలంగాణ లోని రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100శాతం విద్యుదీకరించబడిందని తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించారు. ఈ ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లలో మూడు హైదరాబాద్ నుండి ముగించడం / ప్రారంభించడం వలన ఇవి ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ 3 హైస్పీడ్ రైల్ కారిడార్లు ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయి. ఈ కారిడార్ ఒక త్రిభుజాన్ని ఏర్పరుస్తుంది మరియు విద్య, ఆరోగ్యం,వ్యాపారం మొదలైన వాటికి దోహదపడే ఆర్థిక వృద్ధి కారిడార్‌గా పనిచేస్తుంది. ఈ హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టడంతో హైదరాబాద్-బెంగళూరు మధ్య ప్రయాణ సమయం 2 గంటలు, హైదరాబాద్-చెన్నై 02.55 నిమిషాలు, హైదరాబాద్-పూణే మధ్య ప్రయాణ సమయం 01.55 నిమిషాలు ఉంటుందని తెలిపారు.ఈ నిరంతర ప్రయత్నం అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి, ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక, ఆర్థిక కేంద్రంగా తెలంగాణ వృద్ధికి మద్దతు ఇస్తుందని వెల్లడించారు.

## ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారానికి

# కదలిన జన ప్రభంజనం

### -మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



**వనపర్తి, మహానది న్యూస్, ఫిబ్రవరి 02:** వనపర్తి పట్టణ మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోంది. సోమవారం పట్టణంలో 13,14,17 వార్డు ల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు స్థానిక ప్రజలు, మహిళలు తిలకం దిద్దుతూ మంగళ హారతులు ఇస్తూ, డప్పు వాయిద్యాల మధ్యన, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటీ ప్రచారం నిర్వహిస్తూ హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. వనపర్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి నిరుపేద ప్రజలకువెన్నుదన్నుగా నిలుస్తోంద న్నారు. ఒక ప్రణాళిక ప్రకారం వార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. వార్డు కౌన్సిలర్లు గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించ చేయుతను ఇవ్వాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్రచారంలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తామన్నారు. గత మూడు రోజుల నుంచి వనపర్తి పట్టణంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలవడం గమనార్హం. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డు పల్లి పరుశురాం, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడు, నాయకులు సాయి చరణ్ రెడ్డి, లక్కాకుల సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, బి.కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మహేష్, బ్రహ్మ య్య చారి, పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులు చీర్ల విజయ్ చందర్ , తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ ,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జై స్వరాజ్ పార్టీ ఏలూరు జిల్లా ఇంచార్జిగా మోహన్ రావు గౌడ్



**హైదరాబాద్, మహానది న్యూస్, ఫిబ్రవరి 02:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా జై స్వరాజ్ పార్టీ ఇంచార్జిగా జిల్లాకు చెందిన పరసా అమ్మ మోహన రావు గౌడ్ ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ నియమించారు. జిల్లాలోని కామవరపుకోట గ్రామానికి చెందిన పరసా అమ్మ మోహన రావు గౌడ్ నియామక పత్రాలను సోమవారం ఆన్లైన్ లో పంపించారు. రాజకీయ అనుభవం ఉన్న మోహన రావు గౌడ్ ఏలూరు జిల్లాలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

అదే విధంగా చాలా కాలంగా జై స్వరాజ్ పార్టీ అభిమానిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా మోహన రావు గౌడ్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, పార్టీకి చెందిన వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఏలూరు జిల్లాలో జై స్వరాజ్ పార్టీని పల్లె పల్లెకు విస్తరిస్తానని, తనను గుర్తించి జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కన్వీనర్లను, మండలాల అధ్యక్షులను పార్టీ అనుమతితో నియమిస్తామని ఆయన అన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### -9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా

### -ప్రచారంలో దూసుకుపోతున్న పైడి శ్రీధర్ గుప్తా

**నర్సాపూర్ ,మహనది న్యూస్ ఫిబ్రవరి 02:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు ప్రజలు ఒక్కసారి తనకు కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే 9 వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా ఓటర్లను కోరారు. సోమవారం 9వ వార్డు పరిధిలోని చైతన్యపురి, గోకుల్ నగర్ కాలనీలలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ తనకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 9వ వార్డును ఇప్పటివరకు కౌన్సిలర్ గా పాలించిన వారు కాలనీలోని సమస్యలను పట్టించుకోకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రభుత్వం నుంచి నిధులు 9వ వార్డు పరిధిలోని కాలనీలలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని ఆయన అన్నారు.



# ఒక్కసారి అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా

### -11వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నిరంజన్ దాస్

**నర్సాపూర్, మహానది న్యూస్, ఫిబ్రవరి 02:** 11వ వార్డు ప్రజలు ఒక్కసారి తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే 11వ వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని 11వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నిరంజన్ దాస్ అన్నారు. సోమవారం ఆయన 11వ వార్డులో పర్యటించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను కౌన్సిలర్ గా గెలిపించాలని ప్రజలను కోరారు. యువ నాయకుడిగా మీ ముందుకు వచ్చానని ఒక్కసారి అవకాశం ఇస్తే ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉండి సేవకుడిగా సేవలు అందిస్తానని ఆయన ప్రజలను కోరారు.



